విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
ఆదివారం 16 మార్చి 2025

# బహుజన బాంధవుడు "కాన్షీరాం" ఘనంగా 91వ జయింతి వేడుకలు

రాయదుర్గం, మార్చి15 (అనంత ప్రభ)

రాయదుర్గం ఈరోజు బహుజన బాంధవుడు కి. శే. బి. ఎస్. పి. అధినేత కాన్షిరాం తొంబై ఒకటవ జయంతి ఘనంగా జరుపుకొన్నారు దళితుల సంక్షేమం కోసం పాటుపడి బహుజన బాంధవుడు గా ఖ్యాతి గడించిన మాన్యవర్ కాన్షీరాం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు అన్నారు. సాహబ్ కాన్షీరాం 91వ జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక ఏపీ ఎన్జీఓ హోమ్ లో ఆయన కాన్షీరాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల పెత్తనం చెలాయిస్తూ, అరాచక పాలనలో అణగదొక్కబడుతున్న బహుజనులకు సమన్యాయం చేయాలని భావించిన ఆయన ఎన్నో సంస్థలను స్థాపించి, వారికి అండగా నిలిచారన్నారు. నిమ్న జాతులకు అండగా నిలిచి వారిని రాజ్యాధికారం దిశగా తీసుకెళ్లాలని భావించిన ఆయన అంబేద్కర్ ఆశయాలకు బద్ధుడై, ఆయన జయంతి రోజున పార్టీని స్థాపించాలని 1984 ఏప్రిల్ 14న కాన్షీరాం "బహుజన్ సమాజ్ పార్టీని " స్థాపించారని తెలిపారు. త్యాగానికి, ఆత్మ గౌరవానికి మారు పేరు అయిన కాన్షీరాంతోనే బహుజనుల జాతి మేల్కొనిందని కొనియాడారు. పార్టీ వ్యవస్థాపకుడైన కాన్షీరాం పార్టీ బాధ్యతలను బెహన్ మాయావతికి అప్పగిస్తే, ఆమె నాలుగు పర్యాయాలు అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ కు ముఖ్యమంత్రి అయ్యారన్నారు. కావున బీఎస్పీ నాయకులు డా. బీఆర్ అంబేద్కర్, కాన్షీరాం, జ్యోతిరావ్ పూలే అడుగుజాడల్లో, బెహన్ మాయావతి నాయకత్వంలో నడిచి వారి ఆశయ సాధనకోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. బహుజనులకు రాజ్యాధికారం వచ్చినప్పుడే అన్ని రంగాల్లో దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.



43 మంది పార్టీలో చేరిక :

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పార్టీ కోసం శ్రమిస్తున్న తీరును గమనించిన పలువురు ఆయన నాయకత్వంలో పనిచేయడానికి ఇష్టపడి 43 మంది శనివారం బీఎస్పీ పార్టీలో చేరారు. రాయదుర్గం మండలంలోని టి.వీరాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మిలిటరీ మల్లేశ్, గంగప్పతో పాటు నలుగురు, 74 ఉడేగోళం గ్రామానికి చెందిన నింగప్ప, కొల్లప్ప, దుర్గేష్ తో పాటు 16 మంది, కాశీపురం గ్రామానికి చెందిన అజిత్, దేవా,తమ్మన్న, హరిక్రిష్ణతో పాటు 9 మంది, గుమ్మగట్ట మండలం శిరిగేదొడ్డి గ్రామం నుండి కొల్లారి, మైలార, శివకుమార్ తో పాటు 7 మంది, బీటీపీ నుండి నాగరాజు, హనుమంతుతో పాటు 7 మంది పార్టీలో చేరగా, వారికి చిందనూరు నాగరాజు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ముస్లిపల్ చేర్మెన్ గా ముస్లిం లకు అవకాశం కల్పించాలి:

ఇటీవల వైఎస్సార్సీపీలో జరుగుతున్న లుకలుకల గురించి విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, అది ఆ పార్టీ అంతర్గత విషయమన్నారు. అయితే రాయదుర్గం పట్టణంలో జనాభా పరంగా రెండవ స్థానంలో ఉన్న ముస్లిం కౌన్సిలర్లు ఒక ఏడాది మున్సిపల్ చేర్మెన్ పదవి అడగడంలో న్యాయం ఉ ందన్నారు. వారికి కూడా ఒక్కచాన్స్ ఇస్తే ఆ కులాన్ని కూడా గౌరవించిన వారమవుతామని, అలా కాకుండా కేవలం ఓటు బ్యాంకుగా చూడడం సబబు కాదని వ్యాఖ్యానించారు.

ప్రజాదర్బార్ వల్ల ఒనగూరేదేమీ లేదుః

ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేపట్టిన ప్రజాదర్బార్ వల్ల సమస్యలతో వచ్చిన ప్రజలకు ఒనగూరేదేమీ లేదని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఎద్దేవా చేశారు. ఇంతకు మునుపు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన అర్జీలకే అతీ గతీ లేదన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిర్వహించిన ప్రజాదర్బార్ అర్జీలకైనా పరిష్కారం దొరికితే సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, నియోజకవర్గ అధ్యక్షులు జయచంద్ర, కన్వీనర్ కృష్ణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్



ముదిగుబ్బ, మార్చి15 (అనంత ప్రభ)

ముదిగుబ్బ మండలం, ములకవేముల క్రాస్ వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ లైనింగ్ పనులకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గం సహా రాయలసీమ ప్రాంతంలోని ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి కృషి చేస్తుందని పేర్కొన్నారు. రూ. 936.7 కోట్లతో హంద్రీనీవా మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు ముదిగుబ్బ మండలంలోని పట్నం వరకు 184 కిలోమీటర్ల హంద్రీనీవా మెయిన్ కెనాల్ లైనింగ్ పనులను రూ. 936.7 కోట్ల వ్యయంతో చేపట్టుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత కాలువ ద్వారా నీటి సరఫరా మరింత మెరుగవుతుందని, సాగునీరు అందుబాటులోకి వచ్చి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.

రూ. 319.6 కోట్లతో పుంగనూరు బ్రాంచ్ కెనాల్ పనులు

పుంగనూరు బ్రాంచ్ కెనాల్లో పట్నం దగ్గర నుంచి తనకల్లు మండలంలోని కొక్కంటి క్రాస్ వరకు 75 కిలోమీటర్ల లైనింగ్ పనులను రూ. 319.6 కోట్ల వ్యయంతో చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ఈ పనులు పూర్తి అయితే, ఈ ప్రాంత రైతులకు నీటి లభ్యత పెరిగి వ్యవసాయ భూభాగం విస్తీర్ణం మరింత పెరుగుతుందని వివరించారు. రాయలసీమ ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది ఈ ప్రాజెక్టులు పూర్తి కాగానే ధర్మవరం పరిసర గ్రామాలకే కాకుండా రాయలసీమ మొత్తం ప్రజలకు నీటి కొరత సమస్య నుండి ఉపశమనం కలుగుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. తాగునీరు, సాగునీరు అందించడంలో ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టం చేస్తూ, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ప్రాజెక్టు మేనేజర్ వెంకటరావు, మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ మంజునాథ్, అధికారులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా ముందుకు సాగుదాం

ధర్మవరం, మార్చి15 (అనంత ప్రభ)

పరిశుభ్రతతోనేఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించవచ్చునని రాష్ట్రఆరోగ్యకుటుంబ సంక్షేమ మరియువైద్యవిద్యశాఖమంత్రి వై. సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ రైల్వే స్టేషన్ రోడ్డువద్దశనివారం ఉదయం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన పార్కులో మంత్రి పలు మొక్కలను నాటారు. అలాగే కార్యక్రమానికి ప్రక్కనే ఉన్న 19వ వార్డు లో మంత్రి పరిసరాల పరిశుభ్రత అవగాహనలో భాగంగా చీపురును చేతపట్టి రోడ్డును ఊడ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చునని మంత్రి తెలిపారు. ముఖ్యంగా అత్యంత పరిశుభ్రత ప్రాంతంగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ధర్మవరంను తీర్చిదిద్దే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని అలాగే కూటమి ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేశంలో అగ్రగామిగా నిలపాలని దృఢ సంకల్పంతో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అన్నిచర్యలుతీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. 2014 సంవత్సరంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు మంత్రి గుర్తు చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధర్మవరం ప్రాంతానికి ఎంతో ప్రత్యేకత ఉందని అందువల్ల ఈ ప్రాంత ప్రజలు సామాజిక బాధ్యతతో ధర్మవరం ను సుందర వనంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల సహకరించాలన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడమే తన ధ్యేయం అని దీనికై రాబోయే రోజుల్లో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత చాలాకాలంగా ఈ పార్క్ ప్రాంతంలో చెత్త పేరుకుపోవడం వల్ల ఈ ప్రాంతాన్ని సుందరీకరణ చేసి నూతన పార్కుగా ఏర్పాటు చేయడం శుభ పరిణామం ఉన్నారు. ప్రస్తుత పార్కులో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై విస్తృతంగా ప్రజల్లో చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిసరాల శుభ్రత అంటే ప్రభుత్వం లేదా పారిసుద్ధ్య కార్మికుల బాధ్యత అనే ఆలోచనను పక్కకు పెట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్న భావన పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. డయేరియా, మలేరియా, చికెన్ గునియా తదితర లాంటి రోగాల బారిన పడకుండా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవాలని మంత్రి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, నేచర్ తదితర అనేక సర్వే సంస్థలు కూడా ప్రజల ఆరోగ్య పరిరక్షణపై హెచ్చరిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంతో పాటు విద్యార్థులు పరీక్షల అనంతరం వేసవి సెలవు సమయంలో ప్రతి శనివారం స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ దేశం, రాష్ట్రం



ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. శుభ్రతను స్వచ్ఛతను మన జీవితంలో ఒక భాగంగా పరిగణించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. పరిశుభ్రతతో పాటు ధర్మవరంలో ప్లాస్టిక్ వాడకం నియంత్రణకు దోహదపడాలన్నారు. రాష్ట్రంలో సుమారు 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ అలాగే సుమారు 57 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే ప్రయత్నం జరిగిందని మంత్రి తెలిపారు. ధర్మవరంలో గత కొంత కాలంగా సుమారు 57వేల పేరుకుపోయిన చెత్తను తొలగించే క్రమంలో యం ఆర్ ఎఫ్ ప్రాజెక్టు రూ. 2.కోట్ల 50 లక్షలతో డంపింగ్ యార్డ్ వర్మి కంపోస్టు ఏర్పాటు చేశామని తద్వారా వచ్చే ఎరువులను ఇలాంటి పార్కులకు పురపాలక సంఘం ఉపయోగించడం పట్ల మంత్రి అభినందించారు. తదితరకార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 కోట్ల 75 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని తద్వారా అక్కాచెల్లెళ్ల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించడం తో పాటు 93% రక్షించబడినట్లు మంత్రి తెలిపారు. గత పాలకులు ధర్మవరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అలసత్వం ప్రదర్శించారని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛతను ఒక ఉద్యమ స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం చెత్త సేకరణ కొరకు ఏర్పాటుచేసిన తోపుడు బండ్లను పురపాలక సంఘం కార్మికులకు అందించే క్రమంలో వాటిని మంత్రి ప్రారంభించారు. అలాగే స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛఆంధ్ర పై అవగాహన ర్యాలీని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, కేహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్, అనంతపురం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, రూరల్ అధ్యక్షులు గొట్టలూరు చంద్ర, టిడిపి నాయకులు, కమతం కాటమయ్య, కేసగల్ల శ్రీనివాసులు, సంద రాఘవ, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, శారద మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు, అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, మార్చి 15(అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదలకు క్యాంపు కార్యాలయంలో రూ.27,12,600 రూపాయల సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు తో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు



## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం పై అవగాహన

కూడేరు, మార్చి 15 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం రోజున మానవహారంగా ఏర్పడి విద్యార్థి,విద్యార్థినీలతో కలిసి స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మీనుగా లలితమ్మ, ఎంపీడీవో కుళాయి స్వామి, స్థానిక పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు పిడి. అప్పలప్ప , వెల్ఫేర్ అసిస్టెంట్ రామేశ్వరి, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు స్వచ్ఛ్ ఆంధ్రా ,స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పారిశుద్ధ కార్మికులతో కలసి శనివారం రోజున ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ ప్రారంభించాలని పంచాయతీరాజ్, మరియు గ్రామపంచాయతీ అధికారులు మన ఇంటి పరిసరాలను మనమే శుభ్రం స్వచ్ఛతను పాటించాలని ఆదేశించారు. అందులో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో అవగాహన కల్పించి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త సేకరించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా కూడేరు మండలం నందు అన్ని గ్రామపంచాయతీల నందు పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో క్లాప్ మిత్ర లతో మండల విద్యా కార్యాలయం ముందు ఉన్నటువంటి చెత్తా




చెత్తారని మరియు ఇంటి నుంచి చెత్త సేకరించి గ్రామంలోని ఎస్డబ్ల్యూపీసీ షెడ్లకు తరలించడం జరిగింది.అలాగే కూడేరు గ్రామపంచాయతీ నందు ఎంపీడీవో కుల్లాయి స్వామి , ఈవోఆర్డి రాధాకృష్ణ ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలకు, షాపుల యజమానులకు, తోపుడు బండ్ల వారికి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఇంటి నుంచే తడి చెత్త ,పొడి చెత్త వేరుచేసి క్లాప్ మిత్రలకు అందించి స్వచ్ఛ ఆంధ్రా , స్వచ్ఛ దివాస్ కార్యక్రమా కలను సహకారం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగా లలితమ్మ, ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఈ ఓ ఆర్ డి రాధాకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ నాగ దివ్య, పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుల పిడి అప్పలప్ప, ఏఎన్ఎం లు , వెల్ఫేర్ అసిస్టెంట్ రామేశ్వరి, డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పారిశుద్ధ కార్మికులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించండి...

శింగనమల, మార్చి15 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గం అలంకరాయునిపేట గ్రామంలో, కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించాలని ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ ఎం.ఎస్.రాజు గారు మరియు శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ గారు సచివాలయంలోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. అలంకరాయుని పేట గ్రామస్తులు వర్షాకాలంలో కూతలేరు వంక పొంగిన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే వంక పొంగిన సమయంలో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రివర్యులు సానుకూలంగా స్పందించి, తక్షణమే ఈ వంకపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రివర్యులను కలిసిన అనంతరం...రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు గారికి మడకశిర శాసనసభ్యులు, శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ గారు సచివాలయంలోని తన కార్యాలయంలో



మర్యాదపూర్వకంగా కలిసి కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ ఉమ్మడిగా వినతిపత్రం అందించారు. వర్షాకాలంలో వంక పొంగినప్పుడు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అదేవిధంగా రైతులు, రైతు కూలీలు పనులకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు. ఏళ్ల తరబడి అలంకరాయునిపేట గ్రామస్తులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపించాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, అలంకరాయునిపేట గ్రామంలో కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మార్చి 15(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని ఆగాపే వృద్ధాశ్రమములో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ తెలిపారు. యాడికి మండల కేంద్రానికి చెందిన ఈటే అచ్చన్న నాలుగో వర్ధంతి సందర్భంగా భార్య జ్ఞానాక్షమ్మ పెద్ద కుమారుడు ఈటే జాన్, భార్య దేవమని, పెద్ద మనవడు అభిషేక్, మనవరాలు ఇంద్రజ, చిన్న మనవడు బిట్టు, అల్లుడు మున్నా, చెల్లెలు మునెమ్మ, మేనల్లుడు విజయ్ కుమార్ వీరి కుటుంబం ఆశ్రమంలో ఉన్న వృద్ధులందరికీ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ మరియు ఆశ్రమంలోని వృద్ధులందరూ ఈటె అచ్చన్న కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## అన్నదాతలకు అల్పాహారాన్ని ఏర్పాటుచేసిన గంగవరం రత్నం శెట్టి కుటుంబ సభ్యులు




యాడికి, మార్చి 15(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వృషబాల చేత రాతిదూలం లాగుడు పోటీలకు విచ్చేసిన అన్నదాతలకు ( రైతులకు), యాడికి మండల ప్రజలకు దాదాపు 1000 మందికి పైగా అల్పాహార పంపిణీ మండల కేంద్రానికి చెందిన గంగవరం రత్నం శెట్టి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. వీరు ప్రతి సంవత్సరము అన్నదాతలకు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు, భవిష్యత్తులో కూడా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దయతో ఈ విధంగా ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరము అన్నదాతలకు ఇబ్బందులు కలగకుండా అల్పాహారాన్ని ఏర్పాటు చేయడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తూ గంగవరం రత్నం శెట్టి కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగవరం శ్రీధర్, పవన్, వాసు, రాజా, రవితేజ, రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి




యాడికి, మార్చి 15(అనంత ప్రభ)
ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని కోనుప్పలపాడు సర్పంచ్ మార్కె రామలక్ష్మి తెలిపారు. శనివారం యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో సర్పంచ్ మార్కె రామలక్ష్మి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుందని, పరిశుభ్రత మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనేదే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర యొక్క ముఖ్య ఉద్దేశమని, పారిశుద్ధ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరు వేరుగా ఇవ్వాలని, గ్రామపరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మార్కె రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



యాడికి, మార్చి 15(అనంత ప్రభ)
జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఈనెల ఏడవ తేదీ నుండి జరిగిన శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు మరియు ఈనెల 14వ తేదీన జరిగిన స్వామి వారి కళ్యాణం రథోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య మాట్లాడుతూ శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించడానికి సహకరించిన నాయకులకు, అధికారులకు, గ్రామ ప్రజలకు, భక్తులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. యాడికి సీఐ ఈరన్న మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ బ్రహ్మోత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలు కూడా బాగా సహకరించారని తెలిపారు

## యాడికిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు



యాడికి, మార్చి 15(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలో మూడో శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని యాడికి మండల అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డి శశికళ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, తడి పొడి చెత్తను వేరుగా చేసి పారిశుద్ధ సిబ్బందికి ఇవ్వాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వాడుతుంటే పర్యావరణం పరిశుభ్రత దెబ్బతింటుందని, అందుకోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని తెలియజేస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర్రాజు, ఏపీఎం చంద్రశేఖర్ సచివాలయ కార్యదర్శులు రాం సతీష్, గురు రఎ-సేష్ రెడ్డి, శోభారాణి, సచివాలయ సిబ్బంది అనిత, కృష్ణాంజలి, పంచాయతీ అధికారి శ్రీనివాసులు, హేమాద్రి నాయుడు, శ్రీరామ గ్రూప్స్ అధినేత రామిరెడ్డి, రహంతుల్లా, డ్వాక్రా సంఘ మహిళలు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 10 తరగతి పరీక్షలకు రెండు పబ్లిక్ పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లు




కూడేరు, మార్చి15 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , మరియు కేజీబీవీ పాఠశాల ను రెండు పబ్లిక్ పరీక్ష కేంద్రాల ను ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, కూడేరు మండలంలోని 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాలురు 130మంది బాలికలు 150 మంది మొత్తం 280 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు, ఇతర ఒకేషనల్ 39 మంది విద్యార్థులు, కంపార్ట్మెంట్ కింద 42 మంది రాస్తున్నట్లు తెలిపారు, మండల కేంద్రంలోని కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థి విద్యార్థినిలు పరీక్షకు హాజరైతున్నట్లు,ఎలాంటి మాస్ కాపింగ్ జరగకుండా మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ నందు పబ్లిక్ పరీక్ష రాసే గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, అలాగే రెండవ పరీక్షా కేంద్రంగా కేజీవీబీ పాఠశాల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు,కేజీవిపి పాఠశాలలో 100 మంది విద్యార్థి విద్యార్థినీలు పరీక్షలకు హాజరవుతున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు,

## శ్రీ పార్వతి పరమేశ్వర రూపంలో గుండు నాగప్పస్వామి



కూడేరు, మార్చి 15(అనంత ప్రభ)
కూడేరు మండల స్థానిక మండల పరిధిలోని, కోర్రకోడు,చోళ సముద్రం గ్రామాల మధ్య పురాతన కాలం నాటి శ్రీ గుండు నాగప్ప స్వామి భక్తుల కోర్కెలు తీర్చు మహాశివుడు మెడలో వెలిసియున్న నాగేంద్రుని రూపంలో అతి పురాతన ఈపుణ్యస్తలమైన కొర్రకోడు, చోళసముద్రం గ్రామాల మధ్యన వెలసిన శ్రీ గుండు నాగప్ప స్వామి వారిని దర్శించుకోవడానికి జిల్లాలోని అనేక గ్రామాలతోపాటు, కర్నాటక రాష్ట్రం నుండి వేల సంఖ్యలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో నాగల చవితి పురస్కరించుకొని నాలుగు వారాల తోపాటు మహిళా భక్తులు పాలు పోస్తూ నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజిస్తుంటారు, స్వామి వారిని కొలిచే భక్తులకు ఎటువంటి సమస్యలు అయినా భక్తులు కోర్కెలు తీర్చే కొంగ బంగారం గా వెలసాడని అక్కడ వారి గట్టి నమ్మకం, సంతానం కలగని వారికి సంతానాన్ని ప్రసాదిస్తున్నాడని,వివాహం కానివారికి వివాహ భాగ్యం కల్పిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ
భక్తుల కొంగుబంగారమై వెలుగుచున్నాడని భక్తుమండలి విశ్వాసం ఫిబ్రవరి 18 వ తీదీన శ్రీ గుండు నాగప్పస్వామిని దర్శించి తీర్థప్రసాదాలు అందుకొని భగవంతుని కృపకు పా-త్రులు కాగలరని మనవి.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో




కూడేరు, మార్చి 15(అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం మండల వ్యాప్తంగా మరియు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం రోజు ఎంపీడీవో లక్ష్మీ నరసింహా, ఈ ఓ ఆర్ డి కామాక్షి, సూచన మేరకు ఆయా గ్రామ పంచాయతీల యందు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు విద్యార్థి,విద్యార్థినీలతో కలిసి స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మి నరసింహా మాట్లాడుతూ ముఖ్యంగా మన నివాస పరిసర ప్రాంతాలలో ఒకసారి వాడి పడవేయు ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించడం మరియు ప్లాస్టిక్ బదులుగా ఇతర పదార్థములతో త-యారుచేసిన వాటిని గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారు. మనం వాడే ప్లాస్టిక్ వాడకం పూర్తి తగ్గించాలని అందుకు బదులుగా బట్ట బ్యాగులను కాగితపు బ్యాగులను ఉపయోగించాలని చెత్తను సేకరించుటకు తడి చెత్త పొడి చెత్త ను వేరుచేసి హానికరమైనటువంటి వాటిని మూడు రకాల బుట్టలును తప్పక వాడాలని రోడ్లపై అలాగే బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని అలాగే మన నివాస పరిసర ప్రాంతాలలో చెత్తను కాలువలలో వేయడము వల్ల ఎక్కడికక్కడ కాలువలు కూడిపోవడం వల్ల మన పరిసర ప్రాంతాలు అపరిశుభ్రత చోటు చేసుకుంటుందని తద్వారా అనారోగ్య పరిస్థితులకు మనమే కారణమవుతున్నామని ప్రతి ఒక్కరు మన పరిసర ప్రాంతాలలో స్వచ్ఛత, శుభ్రతను పాటించాలని ప్రజలకు అవగాహన కలిగించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం నందు మరియు గ్రామ పంచాయతీల్లో ఆఫీసులను శుభ్రం చేయడం జరిగింది. ఆఫీసులోని ఫైళ్లను శుభ్రంగా ఉంచుకోవడం క్రమ పద్ధతిలో ఉంచుకోవడం మొదలగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ జి లక్ష్మీ నరసింహ ఈఓఆర్డి కామాక్షి, ఆడడబ్ల్యూఎస్ ఏ ఈ శివకుమార్, ఏపీవో సుజాత హై స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## పండించినపంటలకు గిట్టుబాటుధర కల్పించాలి




శింగనమల, మార్చి 15(అనంత ప్రభ)
సింగనమల మండలం కల్లుమడి గ్రామ సిపిఐ నూతన కమిటీ సమావేశముజరిగినది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలవుతున్నారు, మరోపక్క రబీలో పండిస్తున్న పంటలకు పంటల బీమా ప్రీమియం గతంలో ప్రభుత్వమే చెల్లించడం జరుగుతున్నది కానీ రబీలోఈ సంవత్సరం నుండి రైతులే పంటలు బీమా చెల్లించాలని ప్రభుత్వము
చెప్పడం జరిగినది కానీ రైతులు సాగుఖర్చులు భారమై ఇబ్బందులు పడుచున్నారు కాబట్టి ప్రభుత్వమే పంటలు బీమా ప్రీమియాన్ని చెల్లించేటట్లు జీవోవిడుధల చేయాలి రైతులు ఖరీఫ్లో కష్టాలు ఈ రబీలో కూడా వరి వేరుశనగ, తదితర పంటలు కూడా సరైన దిగుబడి రాక రైతులుగా అప్పులే మిగిలాయి కావున ప్రభుత్వం అరకొర పండించిన పంటలకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు అదనంగా25శాతము బోనస్ కలిపి రైతులకు అందించి వ్యవసాయ రంగానికి తోడ్పాటున అందించాలి లేకుంటే రైతులు వ్యవసాయం సాగు భారమై ఆత్మ హత్యలు వైపు మళ్ళే పరిస్థితులు వస్తాయి ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక సబ్సిడీ నిధులు ఇచ్చి ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస-్తున్నాం.
నూతన కమిటీ”
శాఖ కార్యదర్శి సుంకన్న ,సహాయ కార్యదర్శి నాగరాజు, 9 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో
మధు యాదవ్ ,చేనేత మధు, రామసుబ్బారెడ్డి ,సురేష్, నల్లమ్మ, నాగార్జున ,శంకర, వెంకటేష్, నల్లప్ప, ప్రకాశం ,మునీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించిన పిహెచ్సి డాక్టర్ కృష్ణ సౌమ్య రెడ్డి




కూడేరు, మార్చి 15 (అనంత ప్రభ)
కూడేరు మండలం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పీహెచ్సీ డా. కృష్ణ సౌమ్యారెడ్డి వారి సిబ్బందితో కలిసి శనివారం రోజున స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర ఆవరణమంతా స్వచ్ఛ్ ఆంధ్రా , స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రం ఆవరణమంతా వారి సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్లు కృష్ణ సౌమ్య రెడ్డి, వారు సిబ్బందితో కలిసి స్వచ్ఛ్ఆంధ్రా, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో ఆశా వర్కర్ కు తీవ్ర గాయాలు.



శింగనమల, మార్చి 15(అనంత ప్రభ)
మండల కేంద్రంలోని మహిళా హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ పద్మావతి శనివారం సలకం చెరువు నుండి సింగనమలకు వ్యాక్సిన్ తీసుకొని వస్తుండగా చిన్నమట్లగొంది వద్ద ద్విచక్ర వాహనంపై నుండి కిందికి పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి సింగనమల సి హెచ్ సి తీసుకు రావడంతో వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్స కొరకు జిల్లా కేంద్రములోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ వ్యాక్సిన్ తీసుకువచ్చే యం పి ఎచ్ ఓ మేల్ పోస్ట్ ఖాళీగా ఉండడంతో ప్రతిసారి సలకం చెరువుకు వెళ్లి వ్యాక్సిన్ తీసుకురావడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి అందరికీ అనుకూలంగా మండల కేంద్రంలోని సి ఎచ్ సి లో వ్యాక్సిన్ ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు

## డాక్టర్ రామలింగ చౌదరికి భారత మానవ అభివృద్ధి శాఖ అవార్డు ప్రదానం



ఉరవకొండ , మార్చి 15(అనంత ప్రభ)
శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గ్రామీణ అభివృద్ధి శాఖలో అకాడమిక్ కన్సల్టెంట్ గా పని చేస్తున్న ఉరవకొండ మండల పరిధిలోని షేక్షానపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గడపూటి రామలింగ చౌదరికి భారత సామాజిక మండలి శాస్త్ర పరిశోధనా సంస్థ ద్వారా భారత మానవ అభివృద్ధి శాఖ అవార్డును ప్రదానం చేసింది.ఈయన గ్రామీణాభివృద్ధి విభాగంలో విశ్రాంత ఆచార్యులు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ మాజీ రెక్టార్,మాజీ రిజిస్ట్రార్ ఆచార్య జి.శ్రీధర్ పర్యవేక్షణలో కరువు ప్రాంతం అయిన అనంతపురం జిల్లాలో వ్యవసా-య అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధి భద్రతను మెరుగుపరచడంపైన పరిశోధనలు చేశారు.అంతేకాకుండా పలు జాతీయ,అంతర్జాతీయ సదస్సుల్లో గ్రామీణాభివృద్ధి,వ్యవసాయ రంగం సంబంధాలపై,సూక్ష్మ నీటి పారుదల సౌకర్యాల ప్రాధాన్యతలను గురించి అనేక పరిశోధనా పత్రాలు సమర్పించారు.గ్రామీణ అభివృద్ధి విభాగం ద్వారా చేస్తున్న పరిశోధనలకు భారత మానవాభివృద్ధి శాఖ అవార్డు లభించింది

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఆర్టిఐ అవగాహన కార్యక్రమం




తాడిపత్రి, మార్చి14 (అనంత ప్రభ)
సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు హొన్నూరప్ప గారి ఆధ్వర్యంలో అనంతపురం నందు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఆర్టిఐ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు, కళాశాల లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ అంకె రామలింగయ్య గారు, జిల్లా జాయింట్ సెక్రెటరీ పాములాయి భాను ప్రకాష్ గారు, పాల్గొనడం జరిగినది

## విద్యార్థులతో వెట్టిచాకిరి చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు

ఉరవకొండ , మార్చి 15(అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలోని బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూరు ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులతో కొందరు ఉపాధ్యాయులు వెట్టి చాకిరీ పనులు చేయిస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ బాధ్యులైన ప్రధానోపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేయాలని జిల్లా డిఈఓ ను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులతో శక్తికి మించిన బియ్యం బస్తాలను భుజాల మీద వేసుకొని తరలిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారి చోద్యం చూస్తున్నారు అంటూ ప్రసాద్ మండిపడ్డారు.. విద్యార్థులను ఇతర పనులకు బానిసలుగా వాడుకోవడం ఏమిటని ప్రశ్నించారు.

– చదువుకునే ఆసక్తి ఉన్న పేద విద్యార్థులు గురువులు మాట కాదనలేక వస్తువులను విద్యార్థులు తరలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు..

ఉపాధ్యాయులు స్థానికంగా అందుబాటులో ఉండరని . ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తున్నారని ప్రసాద్ ఆరోపించారు . సుదూర ప్రాంతాల నుంచి




ఆలస్యంగా విధులకు హాజరవుతున్నప్పటికీ స్థానిక మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి చోద్యం చూస్తున్నారు.

జిల్లా విద్యాధికారి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ మండలంలోని ఏ ఒక్క పాఠశాల తనిఖీ చేసిన పాపాన పోలేదు. మండల విద్యాధికారి తనిఖీ అంతంత మాత్రమేఅని ప్రసాద్ ధ్వజమెత్తారు..

సమగ్ర విచారణ జరిపించి విద్యా ప్రగతికి తోడ్పడని ఉపాధ్యాయులపై, అలాగే విద్యార్థుల ను పని మనుషులుగా మార్చిన వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను, జిల్లా ప్రణాళిక అధికారిని, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని తల్లిదండ్రులు వేరువేరు పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ విడుదల చేసిన ప్రకటనల్లో డిమాండ్ చేశారు

## హోలీ పేరుతో మహిళా విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న అమృతవల్లి కళాశాల ప్రిన్సిపాల్

ఉరవకొండ , మార్చి 15(అనంత ప్రభ)

హోలీ పేరిట మహిళా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న అమృతవల్లి కళాశాల ప్రిన్సిపల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థి సంఘాల నేతలు పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా పి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి దేవర అరుణ్ కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉపేంద్ర మాట్లాడుతూ నిన్నటి రోజున హోలీ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని విద్యాసంస్థలు సెలవు ఇచ్చారు.కానీ శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో ఉన్న అమృతవల్లి మహిళ డిగ్రీ కళాశాల వారు సెలవు ఇవ్వకుండా స్పెషల్ క్లాస్ పేరుతో అందరిని కళాశాలకు పిలిపించి హోలీ చేసుకోవాలని చెప్పారు. ఆ సమయంలో విద్యార్థులకు విద్యాబుద్ధి నేర్పించే ప్రిన్సిపల్ విద్యార్థు పట్ల నీచంగా ప్రవర్తించడం జరిగింది.దానికి సంబంధించి వీడియో సోషల్ మీడియా నందు వైరల్ గా మారింది. ఒక ప్రిన్సిపాల్ అయ్యుండి హోలీ పేరుతో విద్యార్థులను అసభ్యకరంగా ప్రవర్తించి వారి మీద బురద పోస్తూ దారుణంగా వ్యవహరించినటువంటి అమృతవల్లి డిగ్రీ కళాశాల పై సుమోటో కేసు నమోదుచేసి అమృతవల్లి కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా అమ్మాయిలు చదువుకునే కళాశాలలో కుటుంబంతో నివాసం ఉండకూడదు.కానీ అమృతవల్లి కళాశాలలో అమ్మాయిలకు స్వేచ్ఛ లేకుండా కళాశాల నందు ప్రిన్సిపాలే నివాసం ఉండటం



చాలా దారుణం.అలాగే అమృత వల్లి కళాశాల నందు పల్లె ప్రాంతం నుండి మహిళా కళాశాల అని తల్లిదండ్రులు వారిని చేర్చడం జరుగుతుంది. కానీ కళాశాల నందు విద్యార్థులకు చదువు చెప్పడానికి అధ్యాపకులే లేకుండా కేవలం ఇద్దరితో మాత్రమే కళాశాలను నడుపుతున్నారు. డిగ్రీ చదివి విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్ ఇలా వ్యవహరించడం వల్ల భవిష్యత్తులో వారి జీవితాలు పై ప్రభావం జరిగితే ఎవరు బాధ్యులు ? కావున ఇలాంటి ఘటనలు పునరావతం కాకూడదంటే అమృతవాలి డిగ్రీ కళాశాల యాజమానంపై సుమోటో కేసు నమోదు చేయాలి.కళాశాలను వెంటనే సీజ్ చేసి అక్కడ చదివే విద్యార్థులను వేరొక కళాశాలకు ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము

## టూరిజం శాఖ నిధులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించాలి.

ఉరవకొండ , మార్చి 15(అనంత ప్రభ)

టూరిజం శాఖ నిధులతో గిరిజన గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆ సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు.

ధర్తీ అభ జన జాగృతి గ్రామీణ ఉత్కర్ష అభియాన్ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టుటకు వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా గ్రామపంచాయతీ ఎంపికైనదని టూరిజం శాఖ నిధులతో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సామా సంగ్ మహారాజ్ ఆలయం సమీపంలో బంజారాల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు బంజారా సంఘం నేత ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ వినతి పత్రం సమర్పించారు గుంతకల్లు మండలం గుండాల తండా కు శనివారం గ్రామసభ నిమిత్తం విచ్చేసిన కలెక్టర్ ను కలిశారు ఈ సందర్భంగా ధర్తీ ఆబా జన జాగృతి గ్రామీణ ఉత్కర్ష అభియాన్ పథకం ద్వారా తండాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల సంబంధించి సంబంధిత 23 శాఖల



అంశాలు ఉన్నాయని జిల్లా స్థాయి అధికారులతో తండాలో సమావేశం ఏర్పాటు చేసి చేపట్టవలసిన అభివృద్ధి పనులు తండాకు అవసరమైన సదుపాయాల గురించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చించి ఒక కార్యాచరణ రూపొందించుటకు సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు అలాగే గ్రామములో మెయిన్ రోడ్డు కు ప్రత్యేక నిధులు కేటాయించి సిసి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు

## షాది మహల్ ఈద్గాలను అభివృద్ధి చేస్తాం...

కళ్యాణదుర్గం, మార్చి 15(అనంత ప్రభ)

కళ్యాణదుర్గం పట్టణంలోని ముస్లిం షాది మహల్ ఈద్గాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్రబాబు ముస్లిం సోదరులకు భరోసానిచ్చారు పట్టణంలోని ముస్లిం సోదరులు పలు మసీదులకు చెందిన ముస్లింలు శనివారం ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు వచ్చి ఎమ్మెల్యేను కలిసి పట్టణంలోని ముస్లిం షాది మహల్ చాలా అధ్వానంగా ఉందని వివాహ శుభకార్యాలు చేసుకోవాలంటే సౌకర్యాలు లేక ఇబ్బందికరంగా ఉందని కొన్ని మరమ్మతులు చేసి సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాటు చేయాలని ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమిలినేని సురేంద్రబాబు స్పందిస్తూ షాది మహల్ను అభివృద్ధి చేస్తానని నాతోటి కాంట్రాక్టర్ ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకునే విధంగా ఉండేందుకు తన వంతుగా ఐదు లక్షల రూపాయలు అందించారని ఆ సహాయంతో పాటు తన వంతుగా మిగిలిన 10 లక్షల వరకు తాను అందిస్తానని



వెంటనే అక్కడ అవసరమైన పనులను చేపట్టాలని అలాగే ఈద్గా వద్ద ఇతర మరమ్మత పనులకు ఐదు లక్షల రూపాయల వరకు ఉపయోగించుకోవాలని మిగతా ఏమైనా చిన్న చిన్న పనులు ఉంటే మరి కొంత సాయం అందిస్తానని ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు సురేంద్రబాబు హామీ ఇచ్చారు







## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు
తలకాయ మాంసం – అరకిలో
ఉల్లిపాయ – ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు – రెండు స్పూన్లు
కారం – ఒక స్పూను
పసుపు – ఒక స్పూను
గరం మసాలా – ఒక స్పూను
కొత్తమీరు తరుగు – నాలుగు స్పూనులు
ధనియాల పొడి – ఒక స్పూను
ఉప్పు – రుచికి సరిపడా
కొబ్బరి తురుము – ఒక స్పూను
మిరియాల పొడి – అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా
1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.


దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.

ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..



ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.

వీటిమూలల్లో కర్పూరం, నాఫ్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ–స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.

అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.

తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.

ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.

మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు – రెండు కప్పులు
పంచదార – 200 గ్రాములు
కోవా – అర కప్పు
నెయ్యి – రెండు స్పూనులు
యాలకుల పొడి – ఒక టీస్పూను
జీడిపప్పులు – నాలుగు
కిస్‌మిస్‌లు – ఎనిమిది

తయారీ ఇలా
1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెట్టి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...

పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

# అప్పుడు కొడుకు.. ఇపుడు నాన్నతో.. పూజా హెగ్డే రొమాన్స్



గత కొన్నేళ్ల క్రితం తెలుగు సినిమా దగ్గర పరిచయమైన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్స్ లో నటి పూజా హెగ్డే కూడా ఒక ఆమె అయితే పూజా హెగ్డే పరిచయమైన మొదటి రెండు మూడు సినిమాలు తోనే మంచి ఫ్యామిలీ తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా అక్కడ నుంచి స్టార్ హీరోయిన్గా మారడానికి కూడా ఎంతో సమయాన్ని పూజా హెగ్డే తీసుకోలేదు.

ఎలా ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ హిందీ సినిమాల్లో కూడా పూజ హెగ్డే అద్భుతంగా రాణించింది కానీ కొన్ని నెలల తర్వాత పూజ హెగ్డే డబుల్ ఫాల్ స్టార్ట్ అవడం జరిగింది. ఇలా కెరీర్ గ్రాఫ్ పడిపోతున్న సమయంలో తనకి చాలా అవకాశాలు వచ్చినవి కూడా వెనక్కి వెళ్ళిపోయాయి పైగా ఆల్రెడీ చేసిన సినిమాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి ఫ్లాప్ అవడంతో పూజ హెగ్డే పై గోల్డెన్ లోకి ట్యాగ్ నుంచి ఐరన్ లెగ్ అనే ట్యాగ్ రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

అయితే పూజా హెగ్డే హీరోయిన్ గా మాత్రమే పలు సినిమాలు చేస్తుండటమే కాకుండా తనకి కలిసొచ్చిన ఐటెం సాంగ్స్ కూడా తాను చేసింది. కాగా సినిమాల్లో కొన్ని ఇంట్రెస్టింగ్ పరిస్థితులే కనిపిస్తాయి. మెయిన్ గా కొందరు హీరోయిన్స్ రెండు తరాల నటులతో కూడా నటిస్తారు. మరి ఇలా తెలుగులో చాలా మంది హీరోయిన్ ఒకపక్క యంగ్ హీరోస్ అలాగే వారి తండ్రులతో కూడాస్ సినిమాల్లో రొమాన్స్ చేసినవారు లేకపోలేరు.

ఒకప్పుడు ఇవి కొంచెం ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇపుడు మాత్రం ఇలాంటివి ఏవి లేవు. కాగా ఇపుడు ఇలానే పూజా హెగ్డే ఒకప్పుడు కొడుకులు ఇపుడు వాళ్ళ నాన్నతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయ్యినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. కాగా ఇపుడు పూజా హెగ్డే అక్కినేని హీరోస్ లో తన ఎంట్రీ ఇవ్వడమే అక్కినేని నాగ చైతన్యతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ సినిమా తర్వాత అఖిల్ తో కూడా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా చేసి అందులోని ఇద్దరితో రొమాన్స్ చేసింది. ఇక ఇపుడు ఫైనల్ గా వీరి నాన్న అక్కినేని నాగార్జునతో ఆమె రొమాన్స్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే తమిళ భారీ చిత్రం కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె ఉన్నట్టుగా స్పెషల్ అనౌన్సమెంట్ ని అందించారు.

అయితే ఇందులో ఈమె రజినీతో రొమాన్స్ చేస్తారు అని అనుకున్నారు కానీ ఇది రజినీకాంత్ తో కాదు కింగ్ నాగార్జున సరసన ఆమె కనిపిస్తుంది అని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇలా పూజా హెగ్డే అటు కొడుకులు నాగ చైతన్య, అఖిల్ తో పాటుగా ఇపుడు వాళ్ళ నాన్న నాగార్జునతో కూడా రొమాన్స్ చేయనుంది అని చెప్పాలి. కాగా లాస్ట్ టైం అయితే మెగా కుటుంబంపు హీరోస్ లో రామ్ చరణ్, అల్లు అర్జున్ తో నటించిన యంగ్ హీరోయిన్స్ కాజల్ అగర్వాల్, తమన్నాలు మెగాస్టార్ చిరంజీవి సరసన నటించారు. ఇపుడు మళ్ళీ పూజా హెగ్డే నుంచి ఈ ఫీట్ కనిపిస్తుంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# యువ హీరోయిన్ బంగారం స్మగ్లింగ్.. ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు





సినీ ఇండస్ట్రీలో యంగ్ బ్యూటీలు తమ కెరీర్ ను ఎలా చక్కదిద్దుకోవాలని ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. అసలే ఇండస్ట్రీలో హిట్ పడకపోతే హీరోయిన్ల పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిందే. దాని కోసం హీరోయిన్లు ఎంతో క్రమశిక్షణగా, ఫుల్ ఫోకస్ తో అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఎంత సమయం పడినా పక్కదార్లు మాత్రం తొక్కబోరు. కానీ తాజాగా మాత్రం ఓ హీరోయిన్ ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు అక్రమ రావాణాకు పాల్పడింది. గుర్తించిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమెపై సాక్ష్యాధారాలతో కేసు కూడా నమోదు చేశారు. ఇప్పుడామె వార్త ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచనలంగా మారింది.

కన్నడ నటి రన్యా రావు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదు. కానీ కన్నడిగులకు మాత్రం ఈ ముద్దుగుమ్మ సుపరిచతమే. కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ సరసన 'మానిక్య' అనే చిత్రంలో నటించింది. ఈ మూవీ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'మిర్చి'కి రీమేక్ గా తెరకెక్కింది. కన్నడలోనూ సూపర్ హిట్ చిత్రంగా నిలిచింది.

అలాగే రన్యా రావుకు కూడా నటిగా మంచి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత 'వాగ్', 'పటాకి' వంటి చాత్రల్లో మెరిసింది. ప్రస్తుతం కొన్నాళ్లుగా ఇండస్ట్రీకి మాత్రం దూరంగా ఉంటోందీ ముద్దుగుమ్మ. దాదాపు ఎనిమిదేళ్లుగా ఎలాంటి ఆఫర్లు రావడం లేదు.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉండే రన్యా రావు తాజాగా మాత్రం పోలీసులకు పట్టుబడి షాక్ ఇచ్చింది. ఏకంగా దొంగ రవాణా చేస్తూ ఎయిర్ పోర్ట్ లో పబ్లిక్ గా పోలీసుల చేతికి చిక్కింది. తాజాగా ఆమెపై కేసు నమోదైంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. కన్నడ నటి రన్యా రావును బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. 14.2 కిలోల గోల్డ్ ను దుబాయ్ నుంచి అక్రమ రవాణా చేసిందన్న ఆరోపణ మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఆమెను నిందను కన్ఫమ్ చేశారు. దాని విలువ రూ.12.56 కోట్ల పైగా ఉంటుందని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇక రన్యా రావు ఐపీఎస్ ఆఫీసర్ రామచంద్ర రావు స్టెప్ డాటర్ కావడం గమనార్హం.

దుబాయ్ ఎమిరేట్స్ నుంచి దొంగ రవాణాకు పాల్పడిన ఆమెను సోమవారం రాత్రే అదుపులోకి తీసుకున్నామని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. కోర్టులో హాజరు పర్చగా.. ఆమెకు 14 రోజుల జ్యూడిషీయల్ కస్టడీకి అనుమతించిందని తెలిపారు. ఆమె తరుచూ ఇంటర్నేషనల్ ట్రిప్స్ కు వెళ్తుండట ఎయిర్ పోర్టు సర్వేలైన్స్ లో రికార్డు అవుతూనే ఉందని, పోలీసులు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. కేవలం 15 రోజుల్లోనే ఆమె నాలుగు సార్లు దుబాయ్ కి వెళ్లడంతో ఏదో చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్నదని ఆమెపై అనుమానం వ్యక్తమైందన్నారు.

ఆమె టాప్ జాకెట్ లో, దుస్తుల్లో గోల్డ్ బార్స్ ను దాచి ఉంచిందని, పోలీసులు వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆమెపై 1962 యాక్ట్ కింద కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ తర్వాత రన్యా రావుపై మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. ముమ్మందు మరిన్ని విషయాలను వెల్లడించనున్నారు.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహారాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, దయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్టూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com